
2లో

## వైసీపీలో చేరిన 60 బీసీ కుటుంబాలు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 13 బుధవారం సంపుటి : 28 సంచిక : 54

# మార్కాపురం సీటు కోసం సిగపట్లు

### - ముగ్గురి నడుమ తీవ్రమవుతున్న పోరు





అగ్ని ప్రతినిధి, మార్కాపురం:మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థిగా ఎవరు బరిలో ఉండనున్నారు. అధిష్టానం ఎవరికి సీటుకేటాయించబోతుంది. ఇప్పుడు నియోజక వర్గంలోనే కాదు జిల్లా మొత్తంలో కూడా ఎక్కడ చూసినా ఇదే ఎడతెరిపిలేని చర్చ. ఒక దశలో కందుల నారాయణరెడ్డి కి సీటు ఇస్తారని అనుకుంటుంటే, కాదు నేను బరిలో ఉన్నానంటూ రావిక్రింది కోటేశ్వరరావు ఉరఫ్ లండన్ కోటి బరిలోకి వచ్చారు. వీరిద్దరి మధ్య పోటీ ఉంటుందేమో అనుకునే లోపే మాజీ ఏఎంసి చైర్మన్ డివి కృష్ణారెడ్డి సైతం తాను కూడా సీటు రేసు లో ఉన్నానంటూ ప్రకటించారు. ఇక టిడిపి సోషల్ మీడియా మొబైల్ ద్వారా ఆప్షన్స్ కందుల పేరు ఆ తర్వాత లండన్ కోటి పేరు, తాజాగా డివి కృష్ణారెడ్డి పేరు అడగడం తో ఇక్కడ రాజకీయాలను రసందకాయంలో పడేసింది. ఈ ముగ్గురిలో ఎవరైతే బాగుంటుంది అనే సమాచారాన్ని సేకరించే పనిలో టీడీపీ అధిష్టానం దృష్టి సారించింది. కందుల కు అనుకూలంగా వాతావరణం ఏమాత్రం లేదని పార్టీలోని కొందరు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. ఆయనను కాదంటే మరి ఎవరు సమర్దులనే దానిపైన తీవ్రమైన మధనం చేపట్టారని సమాచారం. ఈ క్రమంలోనే మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త లండన్ కోటి పేరు తెరమీదకు వచ్చింది. ఆ మరునాడే మాజీ ఎయంసీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి పేరు తెరమీదకు రావడం 2లో

## చిలకలూరిపేట సభ విజయవంతం చేద్దాం

### - టీడీపీ నాయకులు కందుల



అగ్ని న్యూస్, పొదిలి : ఈనెల 17న చిలకలూరిపేట లో జరిగే తెలుగుదేశం, జనసేన, బిజెపి ల ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేయాలని,మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి కోరారు. పొదిలి పట్టణంలో మంగళవారం బూత్ కన్వీనర్ల సమావేశం నిర్వహించారు. 2లో

## సంక్షేమ పథకాలు పరుగులు పెట్టేందుకు మరోసారి జగనన్నను సిఎం చేద్దాం

### - ఎమ్మెల్యే అన్నా ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు



అగ్ని న్యూస్,మార్కాపురం: ఏపిలో సంక్షేమ పథకాలు పరుగులు పెట్టేందుకు మరోసారి ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాలని మార్కాపురం నియోజకవర్గ వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పిలుపునిచ్చారు. 2లో

# చిలకలూరిపేట సభ విజయవంతం చేద్దాం

ఈనెల 17వ తేదీన చిలకలూరిపేటలో జరిగే మిత్రపక్షాల బహిరంగ సభ విజయవంతం చేయమని పొదిలి పట్టణ బూత్ కన్వీనర్లకు, క్లస్టర్ ఇంచార్జిలకు, యూనిట్ ఇన్చార్జి లకు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ బహిరంగ సభ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని సభను విజయవంతం చేయాలని పొదిలి పట్టణ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# రంగాపురం రోడ్డుకు మోక్షం

## - ఫలించిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు కృషి



అగ్ని న్యూస్,అర్ధవీడు: ప్రకాశం జిల్లాలో అర్ధవీడు అభివృద్ధికి నోచుకోని అటవీ సమీప మండలం. ఈ మండలంలో రంగాపురం పరిసర గ్రామాల ప్రజలు మండల కేంద్రం అర్ధవీడు వెళ్ళాలంటే రెండు ఆటోలు మారుతూ 40కి.మీ. ప్రయాణం చెయ్యాలి. వీరి అవస్థలకు ముగింపు పలికేందుకు గత ఐదు సంవత్సరాలుగా ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేసిన కృషి ఫలించింది. రూ. 25 కోట్ల రూపాయలతో రంగాపురం నుండి అర్ధవీడు కు బిటి రోడ్డు మంజూరు అయింది. టెండర్ ప్రక్రియ పూర్తవడంతో పంచాయతీ రాజ్ అధికారులు రోడ్డును పరిశీలించి, కాంట్రాక్టర్ తో పనులను ప్రారంభింప చేశారు. మొదటి దఫాగా రూ 7.5 కోట్లతో రంగాపురం నుండి అటవీ ప్రాంతం ప్రారంభం వరకు పనులు పూర్తి చేయనున్నారు. గుత్తేదారు వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ సిహెచ్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ నిర్ణీత వ్యవధిలోగా పనులు పూర్తి చేస్తామన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ సమన్వయకర్త కెపి నాగార్జున రెడ్డి లు ఇరువురు బుధవారం పూజా కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే రంగాపురం నుండి మండల కేంద్రం అర్ధవీడు వెళ్ళేందుకు కేవలం 8కి.మీ. ప్రయాణం చేసి చేరుకోవచ్చు. ఏడు దశాబ్దాల కల నెరవేర నుండటంతో ఈప్రాంత ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# వైసీపీలో చేరిన 60 బీసీ కుటుంబాలు

అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని 60 కుటుంబాల వాల్మీకి నగర్ వాల్మీకులు గిద్దలూరు వైసీపీ ఇంచార్జి, మార్కాపురం శాసన సభ్యులు కుందూరు నాగార్జునరెడ్డి సమక్షంలో వై యస్సార్ పార్టీలోకి మారారు. సాదరంగా పార్టీ కండువాలు కప్పి కుందూరు నాగార్జున రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో మేజర్ పంచాయతీ ముండ్లపాడు గ్రామ సర్పంచ్ పదవి విజయ అవకాశాలకు వాల్మీకి ఓటింగ్ కి చాలా ప్రాధాన్యత ఉంటుందని గతంలో ఎమ్మెల్యే, సర్పంచ్ ఎన్నికల్లో వాల్మీకుల మూకుమ్మడి వోటింగ్ వలన పంచాయతీలో గెలుపుకు వాల్మీకులు కీలకంగా మారారన్నారు. చిన్న చిన్న సమస్యలతో పార్టీకి దూరంగా ఉన్నప్పటికీ బొమ్మని వెంకటేశ్వర్లు, ముండ్ల రంగస్వామీ (బువ్వన్నా ),ఎడమ రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో దాదాపు 80శాతం వాల్మీకి ఓటింగ్ వైసీపీకి అనకూలమైనట్లు గ్రామస్తాయి నాయకులు తెలియజేస్తున్నారు. మేజర్ పంచాయతీ అయిన ముండ్లపాడు అభివృద్ధి పై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలని,తమకున్న నీటిసమస్య గురించి కుందూరు నాగార్జున రెడ్డికి వాల్మీకులు తెలియజేయగా ఖచ్చితంగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని, నీటి సమస్య పరిష్కారానికి వెంటనే బోర్ వేయిస్తానని కుందూరు నాగార్జున రెడ్డి తెలిపారు. అలాగే త్వరలో గ్రామానికి వచ్చి ప్రతీ ఒక్కరిని కలుస్తానని తెలిపారు.


# మార్కాపురం సీటు కోసం సిగపట్లు

గమనించాల్సిన విషయం. తాజా పరిణామాలతో పార్టీ వర్గాలు అయోమయంలో పడ్డాయి. లండన్ కోటి వెనుక జిల్లాకు చెందిన ఒక బలమైన నేత ఉన్నాడని తెలుస్తుంది. ఈ నేపథ్యంలో సీటు కోసం సిగపట్లు పెరిగాయి అనేది స్పష్టం అవుతోంది. కాగా డీవీ కృష్ణారెడ్డి మాత్రం తాను సీటు కోసం రేసు లో ఉన్నానని,అధిష్టానం ఆదేశాల కోసం ఎదురు చూస్తున్న అని అంటున్నట్లు సమాచారం.

# సంక్షేమ పథకాలు పరుగులు పెట్టేందుకు మరోసారి జగనన్నను సిఎం చేద్దాం

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 13 వసంతాలు పూర్తి చేసుకొని 14 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మార్కాపురం టౌన్ లోని గడియార స్తంభం వద్ద ఎమ్మెల్యే అన్నా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా దివంగత మహానేత వైఎస్సార్విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అన్నా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే అన్నా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ ముఖ్య మంత్రి జగనన్న గడచిన 13 ఏళ్ళలో ఎన్నో సవాళ్ళను అధిగమించి, సంపూర్ణ ప్రజా బలంతో ప్రభుత్వం ఏర్పాటు చేసి, అధికారంలోకి వచ్చాక ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 95 శాతం హామీలను అమలు చేయడమే కాక, చెప్పని హామీలతో పాటు, అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల అమలు ద్వారా ప్రజారంజకంగా పరిపాలన చేస్తున్నారన్నారు. 12 సంవత్సరాలప్రజా క్షేత్రంలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించడం జరిగిందని, గడిచిన నాలుగు సంవత్సరాల 10 నెలలు గా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేసిందన్నారు. చరిత్రపుటలు ఎరుగని విప్లవాత్మక పాలనతో రాష్ట్రంలో ప్రతి గడప గడపకు ప్రతి పౌరుడికి ప్రత్యక్షంగా,పరోక్షంగా మేలును చేకూర్చడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో జగనన్న సంక్షేమ పథకాలు అద్భుతంగా భారతదేశానికి తలమానికంగా స్ఫూర్తిదాయకంగా ప్రతి ఒక్కరి గడప వద్దకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సహాయముతో సంక్షేమపథకాలు అందించడం జరిగిందన్నారు. ఏ రాష్ట్రంలోలేని విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టిన ఘనత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. జగనన్న అమ్మ ఒడి, వైయస్సార్ చేయూత,వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ వాహన మిత్ర, వైయస్సార్ కళ్యాణమస్తు, వైయస్సార్ షాదీ తోఫ, వైయస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం తదితర సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టిన ఘనత కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి నాయకులకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్, ఎయంసీ మాజీ చైర్మన్ లు గుంటక సుబ్బారెడ్డి, గొలమారు శ్రీనివాసరెడ్డి,శ్రీశైలం దేవస్థానం దర్మకర్త డాక్టర్ చప్పల్లి కనకదుర్గ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం దర్మకర్త గోపాలుని హరిహరరావు, గుంటక చెన్నారెడ్డి, బుశ్శెట్టి నాగేశ్వరరావు, కశ్శెట్టి నగేష్,తడికమళ్ళ బాలుడు, నల్లబోతుల కొండయ్య, మఖ్బుల్ బాషు,కంది ప్రమీల రెడ్డి, దుర్గా సాగర్, రోజ్ లిడియా, సుష్మిత,మండల, టౌన్ కన్వీనర్లు , మండల, టౌన్ జే సి ఎస్ ఇంచార్జి లు,సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన వైసీపీ ఇంచార్జి కేపీ



అగ్ని న్యూస్, గిద్దలూరు: నియోజకవర్గం పరిధిలో అనారోగ్యం తో బాధపడుతూ చికిత్స పొందిన గిద్దలూరు మండలం నరవ గ్రామానికి చెందిన ఒక మహిళకి 1,20,000 రూ, రాచర్ల మండలం ఒద్దులవాగుపల్లె గ్రామానికి చెందిన మరొకరికి 2,00,000 రూ. లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన డబ్బుని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ ఇంచార్జి కేపీ నాగార్జున రెడ్డి అందజేశారు.వారి వెంట రెండు మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## అతి వేగం మానుకో.. ప్రాణాలు నిలుపుకో



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, అతి వేగం మానుకొని అమూల్యమైన ప్రాణాలు కాపాడుకోవాలని త్రిపురాంతకం ఎస్ఐ సాంబ శివయ్య వాహన దారులకు సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు త్రిపురాంతకం పీఎస్ పరిధిలో రోడ్డు రవాణా భద్రతా కార్యక్రమం నిర్వహించారు. హైవేలో ప్రయాణిస్తున్న బైకులు, ఇతర వాహనాల లైసెన్సు,ఆర్సీని తనిఖీ చేశారు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయడం వాటికి యువత దూరంగా ఉండాలని హితవు పలికారు.



## బాబు తోనే భవిష్యత్తు

అగ్ని న్యూస్, పొదిలి: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల విఘ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ (సూపర్ సిక్స్ పథకాలు) కార్యక్రమంలో భాగంగా పొదిలి పట్టణం లో 16 వ వార్డ్ లో ఇంటింటికి తిరుగుతూ పథకాల గురించి తెలియజేశారు. యువతకు ఉపాధి అవకాశాలు, స్కూళ్లకు వెళ్లే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం, ప్రతి ఏటా రైతుకు ఆర్థిక సహాయం, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ప్రతి స్త్రీకి నెలకు పదిహేను వందల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను వివరించారు. ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం,యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు,బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తాం పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం వంటివి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి, నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలి అని అన్నారు. కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం నాయకులు 16 వ వార్డ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద మహిళలకు వరం ఉజ్వల పథకం



అగ్ని న్యూస్,మార్కాపురం: పేద మహిళలకు ఉజ్వల పథకం వరం అని బిజెపి నాయకులు తెలిపారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ కట్టెల పొయ్యి పై వంటలు చేస్తూ అనారోగ్యం పాలవుతున్న పేద మహిళల కోసం ప్రధానమంత్రి ఉజ్వల పథకం కింద గ్యాస్ పొయ్యిలు, సిలిండర్లు ఉచితంగా మంజూరు చేస్తున్నారని అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.మార్కాపురంలోని నాలుగో బ్లాకులో, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు మద్దెల లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఉజ్వల పథకం లో భాగంగా గ్యాస్ పొయ్యిలు సిలిండర్లు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సిలిండర్, పొయ్యి లు ఇచ్చిన నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పైడిమర్రి శ్రీనివాసరావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ,కవిత, లక్ష్మీ నారాయణ, వెంకటలక్ష్మి,లు పాల్గొన్నారు

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## పేదవారి సొంతింటి కల నెరవేర్చిన ఘనత సి యం జగన్ దే



- వైయస్సార్ చేయూత 4 వ విడత సంబరాలలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

అగ్ని న్యూస్,గిద్దలూరు: పేదవారి సొంతింటి కల నెరవేర్చిన ఘనత సి యం జగన్ దే నని నియోజక వర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి తెలిపారు.నగర పంచాయతీ మార్కెట్ యార్డ్ ఆవరణలో మంగళవారం నమూనా చెక్కుల పంపిణీ, నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కుందూరు నాగార్జున రెడ్డి హాజరయ్యారు.తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది. కుటుంబం బాగుంటేనే ప్రాంతం బాగుంటుంది. ప్రాంతం బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని నమ్మిన ఏకైక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే పేదలందరికీ ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఇచ్చి రిజిస్ట్రేషన్లు ద్వారా సర్వహక్కులు కల్పించి సొంత ఇంటికల నెరవేర్చిన కళ వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్లు ఆర్డీ రామకృష్ణ, కడలి దీపిక,గిద్దలూరు, రాచర్ల ఎంపీపీలు, గిద్దలూరు ఎంపీడీవో, గిద్దలూరు, రాచర్ల, కొమరోలు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు గిద్దలూరు నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం జె సి ఎస్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓలు



అగ్ని న్యూస్,కంభం: మండలంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను ఎంఈఓలు బి.మాల్యాద్రి, కె.శర్వాణి మంగళవారం పరిశీలించారు. పట్టణంలోని వాసవి విద్యానికేతన్,ఆల్ఫా, శ్రీచైతన్య తదితర పరీక్షా కేంద్రాలలో వసతులు,సౌకర్యాలను పరిశీలించారు.గాలి,వెలుతురు త్రాగునీరు మరియు మరుగుదొడ్ల తదితర అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అయా విద్యా సంస్థల యాజమాన్యాలు,సిఆర్పిలు వున్నారు.




# పంచాయితీ ట్రాక్టరు కాంట్రాక్టర్ పరం

అగ్ని న్యూస్, తర్లుపాడు: ప్రభుత్వం పారిశుద్ధ్య నివారణకు మేజర్ పంచాయతీలకు ట్రాక్టర్లను మంజూరు చేసింది. ఈ ట్రాక్టర్ల ద్వారా గ్రామంలోని చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలించాల్సి ఉంది. కానీ అధికార పార్టీ నాయకుడు పంచాయితీట్రాక్టర్లను కాంట్రాక్ట్ పనులకు వినియోగించు కుంటున్నారు. ఈ విషయం తెలిసినప్పటికీ అధికారులు ఏమి చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. తర్లుపాడు పంచాయితీ ట్రాక్టర్ అధికార పార్టీ నాయకుడు కాంట్రాక్ట్ పనులకోసం ఉపయోగిస్తున్నారు. మంగళవారం పంచాయతీ ట్రాక్టర్ కొత్త సచివాలయ భవన నిర్మాణానికి ఇసుకతోలడానికి ఉపయోగించారు. కాంట్రాక్టర్ ప్రైవేట్ ట్రాక్టర్ల ద్వారా తోలించుకోవలసి ఉండగా అధికార పార్టీ నాయకుడు కావడంతో తన ఇష్టానుసారంగా ప్రభుత్వ ట్రాక్టర్ ను కాంట్రాక్ట్ పనులకు ఉపయోగించు కుంటున్నారు. గతంలో కూడా ఈ ట్రాక్టరు పొలంలో కందికట్ట తోలడానికి ఉపయోగించారు. పంచాయితీ పనుల కంటే నాయకుడి వ్యక్తిగత పనులకు వాడటమే సరిపోతుంది గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ చెత్త కుప్పలు కుప్పలుగా ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఈ ట్రాక్టర్ కు సంబంధించిన డ్రైవర్ ఎవరో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. డ్రైవర్ జీతం కూడా ఒక అధికార పార్టీ కార్యకర్తకు ఇస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం అప్పుడప్పుడుపారిశుద్ధ్య కార్మికుల్లో పనిచేసే సరిగ్గా డ్రైవింగ్ చేయలేని ఒక వ్యక్తి నడుపుతున్నాడు. ప్రైవేటు పనులకు ట్రాక్టర్ ఉపయోగించడం పట్ల పంచాయతీ కార్యదర్శి అచ్యుతరావుని వివరణ కోరగా సచివాలయ నిర్మాణ పనులకు పంచాయితీ ట్రాక్టర్ ను ఉపయోగించుకోవచ్చునని అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం పంచాయితీ ట్రాక్టర్ ను ప్రైవేటు పనులకు ఉపయోగించకూడదు.గ్రామంలో చెత్తని ఎత్తి వేయాల్సిన ట్రాక్టరు ఇసుక తోలడానికి ఉపయోగించడం పట్ల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.



# ప్రైవేటు పాఠశాలల్లో పేదలకు 25 శాతం సీట్లు ఉచితం

- ఎంఈఓ శ్రీనివాసులు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: విద్యా హక్కు చట్టం - 2009, ఆర్ టి ఈ 12-16) ప్రకారం రాష్ట్రంలోని అన్నీ ప్రైవేటు పాఠశాలల్లో అనాధలు, దివ్యాంగులు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల చెందిన విద్యార్థులకు 1వ తరగతి లో 25శాతం సీట్లు ఉచితంగా కేటాయించబడ్డాయని ఎంఈఓ శ్రీనివాసులు తెలిపారు ఈ నెల 5వ తేదీ నుండి ఆన్లైన్లో ధరఖాస్తులు స్వీకరించబడుతున్నాయనిమండలంలో గల ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతి నందు ఉచిత సిటు పొందుటకు ఆసక్తి కలిగిన విద్యార్థుల ఆల్లిదండ్రులు గ్రామ వార్డు సచివాలయాల ద్వారా, నెట్ సెంటర్ల ద్వారా, మీసేవా సెంటర్ల ద్వారా మరియు మండల విద్యాశాఖాధికారి కార్యాలయం ద్వారా మార్చి 25 వరకు ధరఖాస్తులు సమర్పించవచ్చని మండల విద్యాశాఖ అధికారులు ప్రగడ శ్రీనివాసులు, సుబ్రమణ్యం లు తెలిపారు. పెద్దారవీడు మండలంలో సిద్ధార్థ ప్రైమరి స్కూలు మాత్రమే ప్రైవేటు పాఠశాల ఉందని కావున సదరు పాఠశాలలో మండలంలో గల తల్లి దండ్రులు 1 వ తరగతి చదువుటకు అర్హత గల విద్యార్థులు తల్లి దండ్రులు వెంటనే ఆన్లైను ధరఖాస్తు చేసుకొనవలసినదిగా కోరారు.

# పట్టాభి రామాలయ

## వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కుందూరు



అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు పట్టణంలో నాయి బ్రాహ్మ ణ సంఘం వారి ఆహ్వానం మేర మంగళవారం శ్రీ పట్టాభి రా మాలయం 7వ వార్షికోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఇంచా ర్జి ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి,వైసీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కెపి నాగార్జున రెడ్డి ని ఘనం గా సత్కరించి ఆహ్వానించారు.

# వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ పథకం ప్రారంభించిన నగర పంచాయతీ చైర్మన్

అగ్ని న్యూస్, గిద్దలూరు: రైల్వే మంత్రిత్వ శాఖ భారతీయ రైల్వేలో మూడంచెల అంశాలతో ఏర్పాటుచేసిన వన్‌స్టేషన్ వన్ ప్రొడక్ట్ పథకాన్ని గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ పథకం ద్వారా రైల్వే స్టేషన్లో సాం ప్రదాయ స్థానిక ఉత్పత్తుల ప్రదర్శన, విక్రయం, గరిష్ట ఆక ర్షణ ,ఈ పథకం ద్వారా వ్యక్తిగత కళాకారులు వృత్తిదారు లు చేనేతకార్మికులు గిరిజనులు స్వయంసహాయక బృందం సభ్యులు సామాజిక సంస్థల అనుబంధం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ సంస్థలసభ్యులు మొదలగువారు లబ్ధిదారులుగా ఉంటారని తెలిపారు .ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 127 రైల్వే స్టేషన్లో 133వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ యూనిట్ల మంగళవా రం గిద్దలూరు రైల్వే స్టేషన్లో అంకితం చేయబడింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కమిషనర్ వి శ్రీనివాసరావు గిద్దలూరు చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సురేష్ జూనియర్ క్లర్క్ రైల్వే సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం వైసిపి ఇంచార్జ్ తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు గ్రోమోర్ సెంటర్ నందు త్రిపురాంతకం మండల పార్టీ కన్వీనర్ శింగారెడ్డి పోలిరెడ్డి ఆధ్వర్యం లో కేక్ కటింగ్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో త్రిపురాంతకం మండలం ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, సర్పం చులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, కార్యకర్త లు,వై సి పి అభిమానులు అందరు పాల్గొని,ఒకరికి ఒకరు కేక్ తినిపించుకుంటు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# 45 మంది టిడీపీలో చేరిక



అగ్ని న్యూస్,ఒంగోలు:ఒంగోలు నగరంలోని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్దన్ నివాసం నందు 15వ డివిజన్ చెందిన వైసీపీ నాయకులు ఉప్పాల సాయి,ముప్పవల సోమరాజు,సంగ సాయి,అన్నపురెడ్డి కోటి,ఉప్పలపాటి వెంకటేశ్వర్లు లు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు టీడీపీ లో చేరారు. వారితో పాటు వారి కుటుంబ సభ్యులు,అనుచరులు సుమారుగా 45 మందికీ జనార్దన్ కండవాలు కప్పి స్వాగతం పలకడం జరిగినది.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## త్రిపురాంతకేశ్వర ఆలయాల్లో

# హుండీల లెక్కింపు

### స్వామి అమ్మవార్ల హుండీ ఆదాయం రూ.13,05,603



అగ్ని న్యూస్, త్రిపురాంతకం: త్రిపురాంతకేశ్వర స్వామి, బాల త్రిపుర సుందరి దేవి జంట ఆలయాల్లో హుండీల లెక్కింపు కార్యక్రమం అధికారులు, ఆలయ ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభించారు. స్వామి వారి హుండీ ఆదాయం రూ.7,85,539 రాగా, అమ్మవారి హుండి ఆదాయం రూ. 5,20,064 వచ్చింది. అన్నదాన హుండీ ఆదాయం రూ.71,264 వచ్చింది. హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని ఈవో చెన్నకేశవరెడ్డి, కమిటీ చైర్మన్ సుబ్బారావు పరిశీలించారు

# పెద్దారవీడులో పులి సంచారం






పులి దాడిలో ఒక ఆవు మృతి, మరో ఆవుకు తీవ్ర గాయాలు

అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలోని గుండంచెర్ల పరిసరాల్లో పెద్దపులి సంచరిస్తోంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మంగళవారం పెద్దపులి దాడిలో ఆవు మృతి చెంది మరో అవుకు తీవ్ర గాయాల పాలైంది. విషయం తెలుసుకున్న అటవీశాఖ అధికారులు ఘటన స్థలాన్ని సీసీ కెమెరాల్లో నమోదైన ఆవులపై దాడిచేసే చిత్రాలు పరిశీలించారు.



# వెలిగొండ ప్రాజెక్టుపై వైకాపాకు చిత్తశుద్ధి లేదు



## - ప్యాకేజి ఇవ్వకుండా ప్రారంభం విడ్డూరం
## - బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి

అగ్ని న్యూస్, మార్కాపురం: ప్రకాశం జిల్లాలో ఇటీవల వెలిగొండ ప్రాజెక్టును ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే ఈ అంశం తీవ్ర వివాదాస్పదం అవుతోంది.వైకాపా ప్రభుత్వ వ్యవహారంపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో ఫైర్ అవుతున్నాయి. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తిపైన వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికి బీజేపీ రాష్ట్ర జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మీడియాతో కలిసి వెలుగొండ్ల ప్రాజెక్ట్ కాలువలను సందర్శించి వాస్తవాలను తెలుసుకునేందుకు నిజనిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సోమవారం వెలిగొండ ప్రాజెక్టుని సందర్శించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. వెలిగొండ మీద వైకాపాకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. రైతులకు, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వకుండా ఏకంగా ప్రాజెక్టుని జాతికి అంకితం చేయడం విడ్డూరమన్నారు. వెలిగొండ రిజర్వాయర్ లో నీటిని నిల్వ చేయాలి అంటే.. నిర్వాసితులను తరలించాలని.. ముందు అది చేయకుండా రేపు జులైలో నీరు ఇస్తామని అనడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఇక్కడే సిఎం చిత్తశుద్ధిని శంకించాల్సి వస్తుందన్నారు.ప్రభుత్వ నిర్ణయం తో వేలాది నిర్వాసితుల కుటుంబాల్లో అభద్రతాభావం ఏర్పడిందని అన్నారు. ప్రాజెక్టుని ప్రారంభించాలని అను కున్నవారు.. ఆరు నెలల ముందుగానే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇచ్చి నిర్వాసితులను పునరావాస ప్రాంతాలకు తరలించాలని అంతే కాకుండా గతంలో తవ్విన అప్రోచ్ కెనాళ్ళు, లింక్ కాలువలు పూర్తిగా పూడికతో నిర్వీర్యం అయ్యాయన్నారు.వాటిలో పూడిక తీయడానికే ఐదారు నెలల సమయం పడుతుంది..ఇవేమి చేయకుండా ఆగ మేఘాల మీద ఎన్నికల కోడ్ వస్తుందేమో అన్న ఉద్దేశంతో ప్రారంభించి రైతులను అన్యాయం చేశారని ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెండింగులో ఉన్న పనులను పూర్తి చేసి.. నిర్వాసితులకు ప్యాకేజీ ఇవ్వాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఓటు వేసే విధానం పై అవగాహన సదస్సు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో గల మెయిన్ బజార్ లో రామాలయం గుడి వద్ద ఈవియమ్ ద్వారా ఓటు ఎలా వేయాలో ఎలక్షన్ కమిషన్ అఫ్ ఇండియా శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఓ వెంకటేశ్వర్లు సదస్సు కు విచ్చేసిన ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో విఆర్ఓ భాస్కర్ రెడ్డి, ఏఎస్ ఐ రామకృష్ణ రెడ్డి, వి ఆర్ ఏలు రంగారావు, రసూల్,చెన్నయ్య ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవి,వెల్ఫేర్ శ్రీధర్‌రెడ్డి ఓటర్లు పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)